TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 9 | 27- 3 - 2024 బుధవారం | పేజీలు : 6 | వెల.4/-

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

## ఫసల్ బీమాకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- కేసీఆర్ పాలనతో పసల్ బీమాకు నో ఎంట్రీ
- రేవంత్ వినతితో ఓకే చెప్పిన కేంద్ర ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం చేసిన వినతికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. వచ్చే వానాకాలం సీజన్ నుండి ఫసల్ బీమా అమలు చేసే అవకాశం ఉంది. ఈ పథకం రైతులకు అనుకూలంగా లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధం అయ్యింది. వచ్చే వానాకాలం నుంచి ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ, అనుమతి కోరుతూ కేంద్రానికి లేఖ రాసింది. దీనికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి.

**ఈసీ అనుమతి తప్పనిసరి..**

ఆహార ధాన్యాల పంటలకు 2 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే ఏదైనా నష్టం వచ్చినప్పుడు పరిహారం అందనుంది. కాగా ఈ పథకం అమలు చేయాలంటే తక్షణమే పథకాన్ని అమలు చేసే కంపెనీలను టెండర్ల ద్వారా ఆహ్వానించాలి. దీనికి నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పుడు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలంటే ఎన్నికల కమిషన్ పర్మిషన్ తప్పనిసరి. ఒకవేళ ఈసీ అనుమతి ఇవ్వకుంటే ఈ పథకం వచ్చే సీజన్ నుంచి అమలు అయ్యే అవకాశాలు తక్కువగానే ఉన్నాయని అంటున్నారు అధికారులు.



రైతులతో మాట్లాడుతున్న కేసీఆర్(ఫైల్)

పల్లె పల్లెకు వెళ్లనున్న గులాబీ బాస్

## రైతన్నలకు కేసీఆర్ భరోసా!

- నీళ్లు లేక ఎండిపోతున్న వందలాది ఎకరాలు
- పంటల పరిశీలనకు రానున్న ఉద్యమ నేత
- రైతుల కడగండ్లను స్వయంగా వీక్షించేందుకు రెడీ
- తొలి పర్యటన నల్గొండ జిల్లాలోనే
- ఏర్పాట్లు చేస్తున్న జిల్లా నేతలు
- రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్న పార్టీ యంత్రాంగం
- నల్లగొండ లోక్‌సభ పరిధిలోని ముషంపల్లి.. భువనగరి పరిధిలోని ఆలేరులో పర్యటన

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు మాజీ సీఎం, గులాబీ బాస్ కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారం రోజులుగా ఎండిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికను అధినేతకు అందజేయడంతో పాటు..స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించాలని అభ్యర్థించారు.అందుకు అనుగుణంగా స్పందించిన కేసీఆర్ తనను కలిసిన కంచర్ల బ్రదర్స్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.**

**తొలుత ముషంపల్లికి రాక..**

నల్లగొండ మండలం ముషంపల్లితో పాటు ఆలేరు నియోజకవర్గ పరిధిలో పర్యటించాలని కేసీఆర్ నిర్ణయించారు. పది సంవత్సరాలుగా ఎండిపోని పంట పొలాలు ఈ సారి ఎందుకు ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ పరిస్థితిని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వివరిస్తుంటే తట్టుకోలేకపోయిన కేసీఆర్ తోణమే తానే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని, ఎండిన పొలాలను పరిశీలిస్తానని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డితో మాట్లాడి రూట్ మ్యాప్ తయారు చేయాలని చెప్పినట్టు తెలుస్తోంది. అత్యధికంగా బోర్లు వేసి నష్టపోయిన నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామం నుంచే ఈ పరిశీలన మొదలుపెట్టేలా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాన్ని రూపొందిస్తోంది.

**వరుసగా.. ఇతర జిల్లాల్లోనూ**

ఇక.. నల్గొండ జిల్లా తర్వాత వరంగల్, మెదక్,రంగారెడ్డి జిల్లాలోనూ కేసీఆర్ పర్యటించనున్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలను చూసి, వారిలో ధైర్యాన్ని నింపనున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నిర్లక్ష్యానికి గురవుతున్న తీరును ఎండగడుతున్నట్టు తెలుస్తోంది.

## బీసీలకు బీపీ లేపొద్దు

### కాంగ్రెస్‌లో ఇంటర్నల్ ఫైట్

- అధిక లోక్‌సభ సీట్ల కోసం బీసీల పట్టు
- అసెంబ్లీ సమయంలో మాట తప్పారని ఆగ్రహం
- ఇప్పుడైన సరిదిద్దుకోవాలంటున్న బీసీ నేతలు
- పీసీసీ చీఫ్ రేవంత్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- కులగణన అంటూ కులపోళ్లకు సీట్లు ఇవ్వరా?
- 17లో ఆరు నుంచి ఏడు స్థానాలు ఇవ్వాల్సిందే
- ఇప్పటికే తొమ్మిది ప్రకటిస్తే బీసీలకు దక్కేది రెండే
- ఇప్పుడుకాకుంటే ఇంకెప్పుడూ సాధించుకోలేం
- కాంగ్రెస్ పార్టీలోని బీసీ లీడర్ల ఆవేదన



తెలంగాణ కాంగ్రెస్‌లో బీసీలు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. కనీసం ఆరు లోక్‌సభ స్థానాలు బీసీలకు ఇవ్వాలని అధిష్టానంపై ఒత్తిడి పెంచుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట ఇచ్చి తప్పారని మండిపడుతున్నారు. ప్రతి లోక్‌సభ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్ల చొప్పున బీసీలకు 34 సీట్లు కేటాయిస్తామని మాటిచ్చారని, తీరా ఎన్నికల సమయానికి కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చారంటున్నారు. ఇక.. అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి సామాజిక న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ చెబుతుంటే.. తెలంగాణ కాంగ్రెస్‌లో మాత్రం బీసీలకు తగిన ప్రాధాన్యం లేదని వీహెచ్ వంటి సీనియర్లు వాపోతున్నారు. మరోవైపు బీజేపీ ఐదు స్థానాలు, బీఆర్ఎస్ ఆరు స్థానాలు బీసీలకు కేటాయించాయి. దీంతో కాంగ్రెస్‌పై కూడా బీసీ నేతలు మెజారిటీ సీట్లు కేటాయించాలని ఒత్తిడి చేస్తున్నారు.

**9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన..**

తెలంగాణ కాంగ్రెస్ ఇప్పటివరకు తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో రెండు ఎస్సీ, ఒకటి ఎస్టీ రిజర్వుడు స్థానాలకు అభ్యర్థుల పేర్లు వెల్లడించింది. మిగతా ఆరు స్థానాల్లో కేవలం రెండు మాత్రమే బీసీలకు కేటాయించింది. జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్‌కు అధిష్టానం అవకాశమిచ్చింది. ఇంకా ఎనిమిది స్థానాలు పెండింగ్‌లో ఉండటంతో... వీటిలో కనీసం నాలుగు స్థానాలు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న చర్చ ప్రకారం మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బీసీ అభ్యర్థి నీలం మధు పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. అలాగే.. బీసీలకు మరో మూడు చోట్ల అవకాశం కల్పించాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఖమ్మం టికెట్ కోసం సీనియర్ నేత వి.హనుమంతరావు పోరాటం చేస్తున్నారు.

**భువనగిరి, నిజామాబాద్ బీసీలకే..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క బీసీకి కూడా టికెట్ ఇవ్వలేదని..ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ నేతలు కోరుతున్నారు. అలాగే.. భువనగిరి నుంచి పున్న కైలాష్ టికెట్ ఆశిస్తున్నారు. ఇక్కడ బీసీలకు టికెట్ ఇస్తే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కోమటిరెడ్డి బ్రదర్స్ బహిరంగంగా చెబుతున్నారు. నిజామాబాద్ నుంచి బీసీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితకు టికెట్ ఇవ్వాలని పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ సూచిస్తున్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అంటూ లోక్‌సభ ఎన్నికల్లోనే న్యాయం జరగాలనే బీసీ నేతల బిగ్ డిమాండ్‌పై కాంగ్రెస్ హైకమాండ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## రైళ్లలో ఖాళీ ల్లేవ్

### ఊరికి పోయేదెలా

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. దీంతో ఈసారి స్కూళ్లకు ముందుగానే సెలవులు ప్రకటించే అవకాశం ఉంది మరోవైపు ఎన్నికలు కూడా ఉండటంతో రైళ్లలో సీట్లన్నీ రెండు నెలల ముందే రిజర్వ్ అయిపోయాయి.దీంతో అత్యవసర పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లేవారికిబెర్తులు దొరకని పరిసితి నెలకొన్నది. వేసవి సెలవులు ముగిసే దాకా ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం కనిపిస్తున్నది. రైళ్లలో 4 నెలల ముందే బెర్తులను రిజర్వు చేసుకునే వెసులుబాటు కల్పించడంతో ప్లానింగ్ ఉన్నవారు ముందుగానే రిజర్వేషన్ చేసుకుంటున్నారు. ఫలితంగా బెర్తులన్నీ ఒకట్రెండు రోజుల్లోనే అయిపోతుండటంతో అత్యవసర ప్రయాణాలు పెట్టుకున్నవారికి ఇబ్బందులు తప్పడం లేదు.

**అపరిమితంగా కోచ్‌లు..**

స్లీపర్, ఏసీ బస్సుల్లో వెళ్దామనుకుంటే అవి పరిమితంగానే అందుబాటులో ఉంటున్నాయి. సెలవుల్లో ప్రత్యేక రైళ్లను నడిపే పరిస్థితి లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనీసం మరో 10 రైళ్లను అదనంగా నడిపితే గానీ సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి లేదు. సాధారణంగా సెలవుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది. దీనికి అనుగుణంగా రైళ్ల సంఖ్య పెరగడంలేదు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తిరుగుతున్న ఈస్ట్‌కోస్ట్ ,గోదావరి, గరీబ్‌, కోణార్క్ ఫలక్‌నూమా తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణికుల అవసరాలను ఏమాత్రం తీర్చలేకపోతున్నాయి. ఇటీవల రెండు వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టినప్పటికీ వాటిలో 1,120 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో రిజర్వేషన్ తెరవగానే హాట్‌కేకుల్లా అయిపోతున్నాయి. దీంతో ప్రత్యేక రైళ్ళు నడపాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

**బస్సులు కూడా ఫుల్**

ఏపీకి వెళ్లే బస్సులు సైతం ఇదే పరిస్థితి...ఏప్రిల్ 20 తర్వాత ప్రయాణించే అన్ని బస్సులు రిజర్వేషన్ పూర్తి అయింది.. ఇక ప్రైవేటు బస్సుల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమి లేదు.. డిమాండ్ పెరగడంతో ఒక్కసారిగా ధరలు పెంచేశారు.దీంతో సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు.

## ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్

- ప్రత్యేక బస్సులు నడపున్న ఆర్టీసీ
- రేపు సాయంత్రం 6 గంటల నుంచి అందుబాటులో బస్సులు
- రాత్రి 11.30 వరకు తిరగనున్న సర్వీసులు
- రాత్రి వేళ మెట్రో వేళల్లో గంటపాటు పొడిగింపు



ఐపీఎల్ 2024లో భాగంగా బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ బుధవారం రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆరంభం కానుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. క్రికెట్ అభిమానుల సౌకర్యార్థం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి స్టేడియానికి 60 స్పెషల్ బస్సులను నడపనున్నట్లు చెప్పారు.బుధవారం సాయంత్రం 6గంటలకు ప్రారంభమై.. రాత్రి 11:30 గంటల దాకా స్టేడియం నుంచి బస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సులను వినియోగించుకుని మ్యాచ్‌ను వీక్షించాలని క్రికెట్ అభిమానులను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం కోరుతోందన్నారు. అలాగే మెట్రో సర్వీస్‌లు సైతం ఒక గంట పొడిగిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.

**ప్రాక్టీస్ ప్రారంభించిన ముంబయి.. సన్ రైజర్స్ జట్లు**

ఈ మ్యాచ్ కోసం ముంబయి, హైదరాబాద్ టీమ్స్ సోమవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఇరు జట్ల ప్లేయర్స్ హోటల్‌కు చేరుకున్నారు. మంగళవారం ఉదయం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ జట్లు ప్రాక్టీస్ చేశాయి..



# వస్తోంది వారాహి!

## గోదారి జిల్లాల్లో విస్తృత యాత్ర

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న వేళ ఏపీలో తెలుగుదేశం- జనసేన- బీజేపీ కూటమి ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారించింది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపుగా పూర్తయింది. కొన్ని సీట్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పవన్ కల్యాణ్ పోటీ చేయబోతోన్నారు. ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వం ఖరారైంది. ఇక నియోజకవర్గంలో ప్రచారానికి సిద్ధపడుతున్నారు. ఈ నెల 30న ఆయన పిఠాపురానికి వెళ్లనున్నారు. వారాహి వాహనంలో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన చేపట్టనున్నారు. దీనితో పాటు జనసేన పార్టీ అధినేతగా అన్ని జిల్లాల్లోనూ పర్యటించనున్నారు. కూటమి బహిరంగ సభలు, రోడ్ షోల్లో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. ఎక్కువగా కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పవన్ పాల్గొనే అవకాశాలున్నాయి. కాపు సామాజిక వర్గం ఓటుబ్యాంకు అధికంగా ఉండే జిల్లాలు కావడమే దీనికి ప్రధాన కారణంగా పార్టీ నేతలు చెబుతున్నారు.

- పీఠాపురానికి ఆరు గ్యారెంటీలు
- వరాలు ప్రకటించిన పవన్‌కళ్యాణ్
- 30 నుంచి పిఠాపురంలో ఎన్నికల ప్రచారం
- తూర్పు, పశ్చిమంలో ఏకధాటిగా పర్యటనలు
- వారాహి వాహనంలోనే విస్తృత ప్రచారం
- షెడ్యూల్ ఖరారులో పవన్ యంత్రాంగం

### ఆరు వరాలతో ఆకట్టుకునే యత్నం..

పిఠాపురంలో ప్రచారానికి శ్రీకారం చుట్టడానికి ముందే పవన్ కల్యాణ్ ఆ నియోజకవర్గంపై వరాలను కురిపిస్తున్నారు. శాసన సభ్యుడిగా తనను ఎన్నుకుంటే ఎలాంటి అభివృద్ధి పనులను చేపడతాననేది ప్రకటించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే వాటిని నెరవేర్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలో ఆరు హామీలను పిఠాపురం ఓటర్లకు వరంగా ఇవ్వబోతున్నారు.

1. యువత సహా అర్హులైన వారందరికీ ఉద్యోగ అవకాశాల కల్పన
2. చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడం
3. ఆధ్యాత్మిక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి
4. పర్యాటక కేంద్రంగానూ అభివృద్ధి పర్చడం
5. ఇక్కడి మత్స్యకారులకు ప్రత్యేకంగా జెట్టీల నిర్మాణాన్ని చేపట్టడం
6. కోస్టల్ కారిడార్‌పై ప్రత్యేక దృష్టి సారించడం అనే ఆరు హామీలను పవన్ కల్యాణ్ ప్రకటించారు.

ఇది తామిచ్చే వాగ్దానమని, తనను గెలిపించుకోవడం పిఠాపురం ప్రజల బాధ్యత అంటూ కొత్త స్లోగన్‌ను పవన్ కల్యాణ్ తీసుకొచ్చారు. ఇవే హామీలు, ఇదే నినాదంతో పిఠాపురం ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారని జనసేన పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## జంగ్‌సైరన్

- ఎన్నికల ప్రచార సాంగ్ విడుదల
- గూస్ బంప్స్ తెప్పిస్తున్న జంగ్ సైరన్
- పవన్ జీవన శైలి హైలెట్




ఈనెల 30వ తేదీ నుంచి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్న క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో జనసేన జంగ్ సైరన్ పేరుతో పాటను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో దుమ్ము రేపుతోంది. పాట విన్న ప్రతి ఒక్కరికి గూస్ బంప్స్ వస్తున్నాయి. ఆ పాటను ఏ రేంజ్ లో రాశారో అర్థం చేసుకోవచ్చు. భగ భగ భగ మండిన భగత్ సింగ్ రా పవన్.. జనసేన జెండా ఎత్తి ఊదే జంగ్ సైరన్ అంటూ సాగిన పాటలో బంగారు పళ్లెంలో తినే పవన్, మనతో కలిసి పంక్తి భోజనం చేయడానికి వచ్చాడని, ఎత్తయిన మేడల్లో సుఖంగా బతకడాన్ని వదిలేసి, మన చెట్టు నీడ కోసం మన చెంతకు వచ్చాడని పాట ద్వారా చెప్పారు.

## కొన్నే పాఠశాలలో పనిచేస్తున్న తులసి ఉపాధ్యాయురాలు హైదరాబాదులో మృతి.

### ఘన నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో పని చేసిన తులసి మేడం...అనారోగ్య కారణం తో నిన్న మృతి చెందినరు.. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొన్నె ఉపాధ్యాయులు శ్రీమతి తులసి కృష్ణవేణి, అంత్యక్రియలకు ఎస్ రావు నగర్ కాప్రా మున్సిపాలిటీ లో హాజరయిన టిఎస్పిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పెచ్చిటి చంద్రశేఖర్ రావు, ఎఫ్ డబ్ల్యూ ఎస్ జిల్లా కన్వీనర్ జి కృష్ణ , టీఎస్ యుటిఎఫ్ బచ్చన్నపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాడిశెట్టి కృష్ణ మూర్తి, గొట్టే కనకయ్య %ఽ% టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు గొట్టె కనకయ్య, శ్రీధర్ యాదగిరి, లలిత, కవిత, సులోచన, శేఖర్, నిరంజని, సంధ్య, శ్రీదేవి, లక్ష్మి , నరసమ్మ, అన్నపూర్ణ, శరత్కల, సరిత, తదితరులు హాజరై నివాళులర్పించారు.

## ఓదెల లో న్యాయస్థానం ఏర్పాటు హర్షనీయం

### – మేమే సాధించామని కొందరు గొప్పలు చెప్పుకోవడం శోచనీయం – అడ్వకేట్ అంబాల రాజు




మన సాక్షి గొంతుక ఓదెల :

పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడంపై ఇందుర్తి గ్రామానికి చెందిన అడ్వకేట్ అంబాల రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యాయస్థానం ఏర్పాటు కొరకు జరిగిన ప్రయత్నాలను విలేకరుల సమావేశంలో వివరించారు.

ఓదెలలో కోర్టు ఏర్పాటుకు తాను మరియు అడ్వకేట్ చిలుక ఆనంద్, కొమిరె గ్రామానికి చెందిన మూల శ్రీధర్ రెడ్డి , తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ కార్యదర్శి పులి దేవేందర్ రెడ్డి , లక్ష్మి,లతో కలిసి విశేషంగా శ్రమించామని తెలిపారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ కు చెందిన కొందరు న్యాయవాదులు ఓదెలలో కోర్టు ఏర్పాటును అడ్డుకోవడానికి ప్రయత్నించినా న్యాయస్థానం ఏర్పాటుకు తాము విశేషంగా శ్రమించి విజయం సాధించామని పేర్కొన్నారు. గూడెం గ్రామ సర్పంచి గోవిందుల ఎల్లస్వామి తోపాటు స్థానిక శాసనసభ్యులు విజయరమణారావు, సహకారంతో కోర్టు ఏర్పాటు సాధ్యపడిందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ..ఇందరి సమిష్టి కృషితో కోర్టు ఏర్పాటు సాధ్యపడితే, హైకోర్టుకు చెందిన స్థానిక న్యాయవాది పొలాస శంకర్ తాను ఒక్కడి వల్లనే న్యాయస్థానం ఏర్పాటు సాధ్యమైందని మీడియాలో ప్రచారం చేసుకోవడం సరి అయింది కాదన్నారు. ఎన్నికల కోడ్ అమలు కారణంగా ఉత్తర్వులు బహిర్గత పరచడం సరి అయిన చర్య కానప్పటికీ అత్యుత్సాహంతో ఆయన ప్రకటించడం శోచనీయమన్నారు. ఈ ఉత్తర్వుల అమలులో ఆటంకాలు ఏర్పడితే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# త్రివేణి సంగమం

## మూడు పార్టీలదీ ఒకే లక్ష్యం



టీడీపీతో కలిసి వెళ్లాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని ఈ మూడు పార్టీల కలయిక ఏపీలో చారిత్రాత్మకంగామారనుందని బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. మూడు పార్టీల కలయికను త్రివేణి సంగమంగా అభివర్ణించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వివిధ రంగాలు, వర్గాలకు చెందిన పలువురు మంగళవారం పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురందేశ్వరి మాట్లాడుతూ.. ఏపీలోని అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. పొత్తుల వల్ల పార్టీలో చాలా మంది ఆశావహులకు నిరాశ ఎదురైందన్నారు. అయితే.. రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పొత్తులు తప్పలేదని అన్నారు.

### వ్యవస్థలను భ్రష్టుపట్టించిన జగన్

వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను తమ చేతుల్లోకి తీసుకుందని పురందేశ్వరి విమర్శించారు. పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారని ఆరోపించారు. అప్పులు భారీగా చేయడమే కాకుండా సెక్రటేరియేట్‌ను, మద్యాన్ని, గనులను, ప్రభుత్వ భవనాలను, భూములను తనఖా పెట్టేశారని మండిపడ్డారు. సెక్రటేరియేట్‌ని తాకట్టు పెట్టకూడదని రాజ్యాంగంలో ఏమైనా రాశారా? అని ఓ వైసీపీ నేత కామెంట్ చేస్తున్నారని పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టే అధికారం ఈ ప్రభుత్వానికి ఎక్కడిదని మండిపడ్డారు.

### అన్ని రంగాల్లో అవినీతి..

వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ అవినీతి పేరుకుపోయిందని పురందేశ్వరి ఆరోపించారు.. మహిళల పుస్తెలు తెగినా.. నాసిరకం మద్యం తాగిస్తామనే రీతిలోనే జగన్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలనే సీఎం జగన్.. ఆ వర్గాలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. ఎస్సీ, బీసీ, ఎస్టీల నిధులు దారి మళ్లించారని, ఎస్సీ యువకుడిని హత్య చేసిన ఎమ్మెల్సీని సీఎం తన పక్కన కూర్చొబెట్టుకుంటున్నారని గుర్తు చేశారు. ఎస్సీలకు జగన్ చేసిన న్యాయం ఇదేనా..? అని మండిపడ్డారు.

**బీజేపీతోనే ఏపీ అభివృద్ధి..** ఏపీ అభివృద్ధికి బీజేపీ అంకితమైపనిచేస్తుందని పురందేశ్వరి స్పష్టంచేశారు. వైసీపీ నిరంకుశ పాలన చూస్తున్నాం. సీఎం జగన్‌ను గద్దె దించాలంటే మూడు పార్టీల కూటమి.. త్రివేణి సంగమం అనివార్యం అన్నారు. బీజేపీ అభ్యర్థులనే కాదు.. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. మూడు పార్టీల జెండాలు వేరైనా.. అజెండా మాత్రం ఒక్కటేనని.. మూడు పార్టీల కూటమి ప్రభుత్వంలోకి వస్తేనే ఏపీలో రామరాజ్యం వస్తుందనే ఆశాభావం వ్యక్తంచేశారు పురందేశ్వరి..

### ఏప్రిల్ 5 నుంచి ప్రచార భేరి

వచ్చే నెల 5వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ప్రచారాన్ని చేపట్టనుందని పురందేశ్వరి చెప్పారు. పురందేశ్వరి బరిలోకి దిగుతున్న రాజమండ్రి నుంచే ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. పార్టీ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు ప్రచారసభల్లో పాల్గొనేలా టూర్ షెడ్యూల్స్‌ను ఖరారు చేస్తున్నారు. వీటితో పాటు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిపి ఉమ్మడి బహిరంగ సభలు కూడా ఎక్కడెక్కడ నిర్వహించాలనే దానిపై ఆలోచన చేస్తున్నారు.

### సీనియర్ లీడర్ల డుమ్మా..

విజయవాడలో బీజేపై నిర్వహించిన కీలక సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు డుమ్మా కొట్టారు. లోక్‌సభ టికెట్లను ఆశించి భంగపడ్డ నాయకులంతా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి సారథ్యంలో జరిగిన ఈ భేటీకి రాకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇక.. డుమ్మా కొట్టిన వారిలో పార్టీ కీలక నేతలు సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహారావు, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

**పదాధికారుల భేటీ..** దీనిలో భాగం 150 మందితో విజయవాడలో బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం మంగళవారం ప్రారంభమైంది. ఈ సమావేశానికి జాతీయ నాయకులతో పాటు, రాష్ట్ర నేతలు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుదాదాపు 150 మంది వరకు హాజరయ్యారు. ఈ మీటింగ్‌కు చీఫ్ గెస్ట్‌గా సిద్ధార్థ్ సింగ్‌హాజరై.. ఎన్నికలకు సంబంధించి బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకునేలా ట్రైనింగ్ ఇచ్చారు. పోటీ చేయబోయే నియోజకవర్గాలకు ప్రత్యేకంగా కొన్ని టీమ్‌లను ఎంపిక చేశారు. బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సీనియర్లకు, నియోజకవర్గంపై పట్టున్నలీడర్లకుప్రచారబాధ్యతలు అప్పగించారు.

# దేవరకొండ మున్సిపాలిటీ వార్డులలో నీటి సమస్యలు పరిష్కరించాలి...

**మన సాక్షి గొంతుక మార్చి 26
దేవరకొండ ప్రతినిధి సిరిందాసు
వెంకటేశ్వర్లు జిల్లా నల్లగొండ
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి
డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్
డిమాండ్...**



దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కొంతమంది సభ్యులు వివిధ వార్డులలో ఉన్నటువంటి నీటి సమస్యలు బీసీ సంక్షేమ సంఘం దృష్టికి రాగా బీసీ సంక్షేమ సంఘం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలో మున్సిపాలిటీ సరఫరా చేసే నీటి సరఫరా ఐదు రోజులు ఒకసారి, వారానికి ఒకసారి రావడం వలన ఇంటిలో ఉన్నటువంటి బోర్లు ఎండాకాలం రావడం వల్ల బోర్లలో నీళ్ళు లేకుండా కనీస అవసరాలు వాడుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ గ్రహించి నివేదిక తెప్పించుకొని ఏ వార్డులలో రోజువారి నీటి సరఫరా సక్రమంగా లేక ఆగిపోయిందా వాటిని వెంటనే గుర్తించి నీటిని సరఫరా చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనియెడరా మున్సిపల్ కార్యాలయం ముందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్, యాదవ సంఘం నాయకులు గెలమోని యాదయ్య,బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులుఎండి అబ్దుల్ కలాం, కోప్పెర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లే వీరి టార్గెట్..


**మరిచామో ఇక అంతే..!
పోలీసుల అదుపులో చీకటి దోపిడీ దొంగలు.
భారీగా పట్టుబడిన బంగారు నగలు.
రిమాండ్ కు తరలింపు.
చేదించిన షాద్ నగర్ పోలీసులు,శంషాబాద్ పోలీసులు.
వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపీ.**

మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

రాత్రి పూట తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను మన షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు...కేసుకు సంబందించిన పూర్తి వివరాలను శంషాబాద్ డిసిపీ మీడియా ద్వారా వెల్లడించారు...షాద్ నగర్ పట్టణానికి చెందిన చెంది రామ్ రెడ్డి ఈనెల ఒకటిన తన కుటుంబంతో కలిసి వెళ్లడం జరిగింది.మళ్లీ తిరిగి రాగా ఇంట్లో మెయిన్ డోర్ తీసి చూడగా, లాకర్ పగలగొట్టి ఉండడం చూసి ఆశ్చర్యపోయారు.అందులో ఉన్నసుమారు రెండు లక్షల పదివేల రూపాయలు దొంగిలించినట్లుగా అనుమానించి వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సిసిఎస్ శంషాబాద్ వారు సీసీ ఫుటేజీ పరిశీలించగా,రాజేష్ శంకర్ పవర్,పవన్ మచ్చింద్ర లు దొంగిలించినట్లుగా తేలింది..నిందితున్ని విచారించగా అతనితో పాటు మరో నలుగురు ఉన్నట్టుగా దర్యాప్తులో తేలింది...విచారణలో ఆసక్తి కరమైన విషయాలు...ఎలికట్ట,దూసకల్,బుజ్జిగూడ ప్రాంతాలలో పాటు వేరు వేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.వీరిపై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో 05,కేసులు,మహేశ్వరంలో 2,పాడి షరీఫ్ -02, ఆమనగల్ -04, కేశంపేట -01,కొత్తూరు-01,నందిగామ-01,కడ్తాల్ -01, శంషాబాద్-03, కందుకూరు -02, మొత్తం 23 కేసులలో దొంగతనాలు చేసినట్లుగా విచారణలో వెల్లడించారు. ఎన్నికల వద్ద నుంచి సుమారు పై తులాల బంగారం, మిగతా పోలీస్ స్టేషన్ పరిధిలో నుండి సుమారు 20 తులాల బంగారంను స్వాధీన పరుచుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని తెలిపారు.

పలువురు సిబ్బందికి రివార్డులు అందజేసిన డిసిపీ.!

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి దిశా నిర్దేశంతో డిసిపి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహారాష్ట్ర ముఠాను పట్టుకోవడంలో పోలీస్ శాఖలోని పలు విభాగాలకు చెందిన






వారు మంచి పురోగతి సాధించారని డిసిపి నారాయణరెడ్డి మీడియాకు తెలిపారు. అడిషనల్ డిసిపి రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్ డిసిపి నరసింహ, అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, సిసిఎస్ ఏసిపి శశాంక్ రెడ్డి అదేవిధంగా షాద్ నగర్ ఏసిపి రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ ప్రతాప్ లింగం, సిసిఎస్ శంషాబాద్ సిఐ పవన్, సిఐ అవినాష్, డిఐ రామ్ రెడ్డి, సిసిఎస్ సిబ్బంది ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ దశరథ్, మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో కేసును చేదించడం జరిగిందని విచారణ అధికారిగా డిఐ రాంరెడ్డి వ్యవహరించారని అదేవిధంగా కేసులో మోహన్, యాదగిరి, జాకీర్, రాజు, రఫీ తదితరులు కీలకపాత్ర పోషించారని వారికి డిసిపి నారాయణరెడ్డి చేతుల మీదుగా రివార్డులు అందజేశారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లపల్లి నరేందర్



మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నివాసమున మర్యాదపూర్వక కలిసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సందర్భంగా ముఖ్యమంత్రికి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిలపల్లి నరేందర్ తెలియజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను నాయకులను కలుపుకొని భారీ మెజార్టీతో చేవెళ్ల పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ముఖ్యంగా జలపల్లి నరేందర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఐదు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నటువంటి జలపల్లి నరేందర్ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు పార్టీలో ప్రాముఖ్యత ఉంటుందని నా మించిన ప్రజలు కార్పొరేషన్ పదవులు కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకే ఈ సందర్భంగా కార్యకర్తలను దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రియదర్శిని మేడి

మన సాక్షి గొంతుక /యాదాద్రి



భువనగిరి జిల్లా

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రియదర్శిని మేడి ని మంగళవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో బెహెన్ జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియమించారు. తెలంగాణ చీఫ్ గా ఉన్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా నేపథ్యంలో పార్టీ పట్ల విధేయత కలిగిన వారికి, రాజీ పడని వారికి అవకాశమిస్తే బహుజన వాదం గెలుస్తుందన్న ఆలోచనతోనే ఈ నియామకం జరిగినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నకిరేకల్ నియోజకవర్గంలో గడపగడపకు ఏనుగు గుర్తును ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లామన్నారు.బహుజనుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ అన్నారు. బహుజనులంతా ఏకతాటిపై వచ్చి అన్ని రంగాల్లో తమ వాటా సాధించుకోవాలన్నారు. తనకు రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించిన నేషనల్ కో ఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతం , రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మరియు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకం కలిసిన శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్

మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ రాబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని రంజిత్ రెడ్డి భారీ మెజారిటీ కష్టపడి శంషాబాద్ మండల్ తీసుకురావాలని చెప్పడం జరిగింది చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గెలిపించుకుంటాము చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి కార్పొరేషన్ పదవులను నామినేటెడ్ పదవులను ఇవ్వడం జరుగుతుందని కష్టపడి నా కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని చేవెళ్ల పార్లమెంటుపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకో రావాలని ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు కార్యకర్తల నాయకుల సమావేశంలో సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

# ఏడుపాయల దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తీన్మార్ మల్లన్న టీ...



మన సాక్షి గొంతుక/మెదక్/బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్...

మెదక్ జిల్లా ఏడుపాయల వన దుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ తీన్మార్ మల్లన్న టీం.పీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న సేవలని ప్రభుత్వం గుర్తించి రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లో భాగంగా తీన్మార్ మల్లన్నకు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలని ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుక అయినా తీన్మార్ మల్లన్న కు కు తన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లన్నకు ఎంపీ టికెట్ కేటాయించి పార్లమెంటుకు పంపాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు దేవేందర్, అడ్వైజర్ గోపాల్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెల్లిమెల్లి సురేష్ పాల్గొన్నారు..

# బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 13వ వర్ధంతి వేడుకలు

**తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**



మన సాక్షి గొంతుక మార్చి 26 దేవరకొండ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 13 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ ఆయన విగ్రహానికి పూలమాలవేసి సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు వాదిగా, స్వాతంత్ర సమరయోధులు, ఎంపీగా గీతా పని వారి సంఘాన్ని ఏర్పాటు చేసి గల్లీ నుంచి ఢిల్లీ వరకు గౌడన్నల యొక్క కల్లు వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేసి సమస్యలను సాధించినటువంటి గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజనలు అందరూ ఏకమై ఉద్యమించి తమ సమస్యలు సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చలమల విజయ గౌడ్, పల్చ కాటన్ గౌడ్ ,జూలూరి రేణు గౌడ్, పల్చ లాలయ్య గౌడ్, పల్చ వీరయ్య గౌడ్, జూలూరు ఆంజనేయులు గౌడ్, కుంభం బాలచందర్ గౌడ్, పల్చ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన సంగమేశ్వర దేవాలయం గుడిని కూల్చిన వారిపై కేసు నమోదు చెయ్యాలి







### బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు, డిమాండ్ శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు జితేందర్

మనసాక్షి గొంతుక: తెలంగాణ బ్యూరో

ఎంతో పురాతనమైన సంగమేశ్వర దేవాలయాన్ని కూల్చిన్న దుండగులపై ఎండోమెంట్ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం ఉన్నచోట గద్దల వాలిపోయే ఎండోమెంట్ అధికారులు ఆదాయం లేని వాటిపై ఎండోమెంట్ అధికారులు చిన్నచూపు చూడడంపై శంషాబాద్ బిజెపి మున్సిపాలిటీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పురాతనమైన దేవాలయం కూల్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు దుండగులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నిస్తున్నారు .అదే ఇతర మతస్తుల దేవాలయాలను కూల్చితే ఇలానే ప్రవర్తిస్తారు అంటూ ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రం రాల్లగూడ గ్రామం 14వ వార్డుకు చెందిన బాలాజీ నగర్ కాలనీకి ఆనుకొని సహజ సిద్ధంగా ఉన్న రాళ్లపై హెచ్ఎండి భూమిలో సర్వేనెంబర్ 626/1లో ఈ యొక్క దేవాలయం దాదాపు 50 సంవత్సరాల క్రితం %ఆ%కొండలపైన వెలసింది . రాల్లగూడ గ్రామస్తులకు ఈ దేవాలయం ప్రధాన దేవాలయం ఉండేది .ఎంతో పురాతన మైన దేవాలయం పైన రియల్టర్ వ్యాపారుల కన్ను పడింది .దీంతో వచ్చిన ఆలోచన స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల తో పాటు స్థానికంగా ఉన్న కొందరి పెద్ద మనుషులకు ఆశ చూపి రాత్రికి రాత్రి కూల్చేశారు. విషయం బయటికి పొక్కడంతో స్థానికుల నుండి వ్యతిరేకత రాకుండా ప్రక్కనే కొంత స్థలాల్లో చిన్న గుడి నిర్మించారు. విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి ,ఆర్ఎస్ఎస్ నాయకులు పలుమార్లు ఆందోళన చేసిన ఇప్పటివరకు ఎండోమెంట్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుండగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది.

శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ కొందరు బడా వ్యాపారవేత్తలు గుడి స్థలాన్ని ఆక్రమించడానికి రాత్రికి రాత్రి కూల్చిన వేసిన సంఘటన తెలియగానే వెంటనే సంఘటన స్థలం చేరుకొని ఎండోమెంట్ అధికారికి, స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆగ్రహం కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుండగులపై చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి పెద్ద మనుషులు స్థానికంగా సొంత ఖర్చులతో దేవాలయం అభివృద్ధి చేస్తే గుడి ఆదాయం మొదలైన తర్వాత గద్దల వాలిపోయే ఎండోమెంట్ అధికారులు ఇలా హిందూ దేవాలయం కూల్చితే మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేవాలయం నుంచి వచ్చి నా ఆదాయం జీతాలు రూపంలో తీసుకోవడం తప్ప దేవాలయం కాపాడాలని ఆలోచన ఏ కోషణ లేదు .ఇప్పటికైనా దుండగులపై చర్య తీసుకోకుంటే త్వరలోనే కార్యాచరణ మొదలు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ , రాజిరెడ్డి,అశోక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభిస్తాం







- సి.ఎం.ఆర్. లక్ష్యాలను సాధిస్తాం
- త్రాగునీటి కొరత రాకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతి కుమారి ఉన్నతాధికారులు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, సి.ఎం.ఆర్.రైస్ లక్ష్యాలు, వేసవిలో త్రాగునీరు ప్రణాళిక వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ లు సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్దేశించిన సి.ఎం.ఆర్.లక్ష్యాలను సాధిస్తామన్నారు.జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని,ముందుగా మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ,ధాన్యం రాకను పరిగణనలోకి తీసుకుని అవసరాలకు తగినట్లుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని,సెంటర్ నిర్వాహకులకు శిక్షణ ఇస్తామన్నారు.ధాన్యం కొనుగోలుకు కేంద్రాలలో సామాగ్రి కొరత లేదన్నారు.త్రాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించామని,బోర్లు,హాండ్ పంప్స్ మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్,రోహిత్ సింగ్,డి.ఆర్.డి.ఓ.మొగులప్ప, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి,సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ ప్రసాద్,జిల్లా పంచాయతీ అధికారి రంగా చారి,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## బీజేపి లో చేరిన మల్లంపేట్ బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు..

**కమలం కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించిన ఈటల రాజేందర్, కూన శ్రీశైలం గౌడ్.**

**మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లి సురేష్..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట 21 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు మల్లంపేట్ లోని %వీచీ=% గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి శ్రీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత శ్రీ కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. మల్లంపేట్ 21 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి - ఆంజనేయులు తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండిగూడెం గణేష్, గాండ్ల బాలరాజు, కొండా శ్రీకాంత్ లతో పాటు సుమారు 200 మంది బీజేపీ లో చేరగా, వారికి ఈటల రాజేందర్, కూన శ్రీశైలం గౌడ్ గార్లు కమలం కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డా.ఎస్ మల్లారెడ్డి గారు, కౌన్సిలర్ రాము గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, కౌన్సిలర్ రాజిరెడ్డి, మల్లేష్ యాదవ్, గోనె మల్లారెడ్డి, అతిష్ బాబు, నర్సింగ రావ్, శ్రీనివాస్ గౌడ్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత దృక్పథం చాటుకున్న గోపాల్ నగర్ ప్రజలు

**మృతుడి కుటుంబానికి సహాయం**



మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వేముల భాస్కర్ అంత్యక్రియలకు మానవత దృక్పథంతో గోపాల్ నగర్ గ్రామ నాయకులు, ప్రజలు తమకు తోచినంత సహాయం గా 18100/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. అందరూ కలిసికట్టుగా సహాయం అందించి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి సహాయం అందించి మానవత దృక్పథం చాటుకున్నారు.ఈ సందర్భంగా గణపురం నగేష్, వల్లాల సత్యనారాయణ,సిరిపాటి రామదాస్, వద్ది ఎల్లయ్య, మంగళపల్లి కృష్ణమూర్తి ,నీల జంపయ్య, గుండ కేశవులు, బాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..

**మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**





మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బహదూర్ పల్లి పరిధిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతిఒక్క నాయకుడు మరియు కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలనీ దిశానిర్దేశం చేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ,మాజీ డీసీసీ అధ్యక్షులు కేయం ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, పున్నారెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , ఏ బ్లాక్, బి బ్లాక్ అధక్షులు మరియు డివిజన్ నాయకులు హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. కావున కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులు ,మహిళా నాయకులు , మైనారిటీ నాయకులు, ఐఎన్టీయుసి నాయకులు,ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవమతం చేశారు.

## పార్టీ బలోపేతంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ...



మన సాక్షి గొంతుక/దుండిగల్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె.య%శీ%.ప్రతాప్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే బలమని, వారందరూ సమిష్టి కృషితో పనిచేస్తే మల్కాజ్గిరి ఎంపీ స్థానాన్ని సులభంగా కైవసం చేసుకోవచ్చని ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేస్తే విజయం మనదే అని కె.య%శీ%. ప్రతాప్ పిలుపునిచ్చారు..

# చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశంలోఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ






## పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు సిబ్బంది ఎంపిక ప్రక్రియ ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం చేపట్టారు.కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ లతో కలిసి పి.ఓ.లు,ఏ.పి.ఓ. లు,ఇతర పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తగినట్లుగా గుర్తిస్తూ అదనంగా రిజర్వ్ లో సిబ్బంది కేటాయింపులు చేపట్టారు.ఈ ప్రక్రియలో మొత్తం 2945 సిబ్బందిని తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్,సి.పి.ఓ.ఇస్మాయిల్, డి.ఐ.ఓ.ఎన్.ఐ.సి. జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్,ఈ.డి.ఎమ్. దుర్గారావు,ఏ.ఓ.రవీందర్, ఎన్నికల సెక్షన్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉద్యోగాల కోసం టిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
గ్రూప్-1,2,3,4 ఎస్ఎస్,ఎస్.సి, ఆర్ఆర్.బి,ఎస్.ఐ,కానిస్టేబుల్ తదితర రాష్ట్ర కేంద్ర స్థాయి ఉద్యోగాల కోసంటిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి దయానంద రాణి తెలిపారు.ఈనెల 28 న వరకు స్థానిక టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ లోస్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కులు మెరిట్ ఆధారంగా సీట్లుకేటాయించడం జరుగుతుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9848503644,7093597488 లలో సంప్రదించాలన్నారు.డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమకుల,ఆదాయం,పదో తరగతి,డిగ్రీ, ఆధార్ కార్డు,పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లకు రావాలన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన శంషాబాద్ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్

**చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి,భారీ మెజార్టీతో గెలిపించండి**





**మన సాక్షి :తెలంగాణ బ్యూరో**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం నిర్వహించడం జరిగింది.ఈసమావేశం లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతిఒక్క నాయకుడు,కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలనీ దిశానిర్దేశం చేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ పి.సంజయ్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి భారీ అధికం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారికి పదవులు వారి ఇంటికి వస్తాయని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు సూచించారు..







## బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి
### చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించుదాం

**మన సాక్షి గొంతుక: తెలంగాణ బ్యూరో**
చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక ప్రక్రియలో భాగంగా ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణీ దేవి, యెగ్గే మల్లేశం దయనంద్ గుప్తా, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు..
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా శంషాబాద్ మున్సిపల్ చెర్ పర్సన్ కోలన్ సుష్మ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ వైస్ చెర్మన్ బండి గోపాల్ యాదవ్ కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకం అయిన ఒక మంచి వ్యక్తి...జడ్పీ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి సేవ చేశారని,బడుగు బలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ని వాణి పార్లమెంట్ లో వినిపించేలా చేద్దాం అన్నారు. 96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరి ఐక్యతకు పాటు పడ్డారని కొనియాడారు.నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లారని,నాడు ఈ ప్రాంత ప్రజలకు తెలియని రంజిత్ రెడ్డిని కేసీఆర్, చెప్పారని ఎంపీగా బీఆర్ఎస్ కారు గుర్తుతో గెలిచిన వారు ఇపుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారికి ఈ ప్రాంత ప్రజలు ఓటుతో సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు...

## క్రీడలు యువతకి ఉన్నతమైన కీర్తి







**మనసాక్షి గొంతుక : రంగారెడ్డి జిల్లా మొయినాబాద్/ రూరల్**
మొయినాబాద్ మండలం లోని బకారం గ్రామంలో గల మైదానం లో 11 ఛాంపియన్ విలేజ్ ప్రీమియం లీగ్ -2024 ప్లాటినమ్. గోల్డ్ .సిల్వర్. కప్ ఫైనల్ సీజన్ -2 వివిధ గ్రామాల నుంచి మొత్తం 24 జట్లు పాల్గొనగ శ్రీరామ్ నగర్ మరియు హిమాయత్ నగర్ గ్రామ జట్లు ఫైనల్ కీ చేరాయి! ఇరు జట్లు పొట పోటీగా, అడగ బైకని సన్నీ యాదవ్ కెప్టెన్సీ లో ,హిమాయత్ జట్టు 98 పరుగులు 17.5 ఓవర్లు అడగ ,రమకాంత్ రెడ్డి కెప్టెన్సీ లో శ్రీరాంనగర్ జట్టు 139/20 ఓవర్లు అదరు . మొత్తం 41 పరుగుల తేడాతో, శ్రీరాంనగర్ జట్టు విజేతగా నిలిచింది... రన్నారప్ హిమాయత్ నగర్ గ్రామం నిలిచింది!స్పాన్సర్ :బి కారుణకకర్ గౌడ్ యస్ ప్రభాకర్ రెడ్డి ఎ అనంత్ రెడ్డి బి కే చైతన్య రెడ్డి కే వెంకట రామారావు యస్ మణికంఠ (రాజు )అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు!

## చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డ రమేష్
### వెలి జర్ల లో తాళ్ల చెరువులో దుర్ఘటన



**మన సాక్షి గొంతుక షాద్ నగర్ :-**
చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి అనంత లోకాలకు చేరుకున్న దుర్ఘటన వెలి జర్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం మధ్యాహ్నం గ్రామంలోని తాళ్ల చెరువులో చేపల వేటకు వెళ్ళాడు . రాత్రి ఇంటికి రాకపోవడంతో గమనించిన కుటుంబీకులు అతని ఆచూకీ కోసం గాలించారు . మంగళవారం గ్రామంలోని తాళ్లచెరువులో గాలించగా మృతదేహం ఆచూకీ లభించింది. నీటిలో మునిగి మృతి చెందినట్లుగా గుర్తించారు. వెలి జర్ల గ్రామానికి చెందిన ఎనగడ్డ రమేష్ గా గుర్తించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గతంలో ఇక్కడే పదుల సంఖ్యలో మృతి చెందారు.

గత కొంత కాలంగా గ్రామంలోని ఉన్న తాళ్లచెరువు చాలా లోతట్టుగా ఉండడంతో నిత్యం నీరు ఉంటుంది. దీంతో చేపలు లభిస్తాయని విశ్వాసంతో గ్రామస్తులు, తండావాసులు చేపల వేటకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. గతంలో ఈ చోట పదుల సంఖ్యలో మృత్యువాత పడ్డ ఘటనలు చోటుచేసుకున్నాయి. చెరువు చుట్టూ కంచ వేయాలని పలుమార్లు గ్రామ పాలకవర్గ సభ్యులకు విన్నవించిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. గతంలో చర్యలు చేపట్టి ఉంటే నేడు నిండు ప్రాణం బలికాకుండా ఉండేదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు చుట్టూ కంచే వేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఇంటిలో యజ్ఞంలా కోటి తలంబ్రాల దీక్ష
### గోటి తలంబ్రాల్లో రిటైర్డ్ ఎంఈఓ సుఖేందర్ దంపతులు





**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 26**
శ్రీరామనవమికి భద్రాచలంలో జరిగే కల్యాణానికి గోటితో ఒలిచి తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తారు.ఈ అద్భుత కార్యక్రమానికి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టింది.భద్రాచల దేవస్థానం అందించిన 150కిలోల ఓడ్లను ఒలిపించి అందించే బాధ్యత సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అప్పగించింది. రామ నామమే ప్రాణంగా భావించి భక్తుల సేవయే భగవంతుని సేవగా భావించిన రామకోటి రామరాజు గ్రామ,గ్రామాన తిరిగి భక్తులందరిని గృహాల్లో గాని,దేవాలయాల్లో గాని సామూహికంగా ఏర్పాటు చేసి భక్తులచే రామనామ స్మరతో చేపించి గోటితో ఓడ్లను ఒలిచి తలంబ్రాలుగా తయారు చేపిస్తున్నాడు.ఈ ఆధ్యాత్మిక అద్భుత కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, చిన్న,పెద్ద తేడా లేకుండా గోటి తలంబ్రాల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డు ఎంఈఓ యెలగందుల సుఖేందర్ సార్ దంపతులు పాల్గొని ఓడ్లను తలంబ్రాలుగా తయారుచేసి రామకోటి రామరాజుకు మంగళవారం నాడు అందజేశారు.భద్రాచల రామయ్య తలంబ్రాల్లో మమ్మల్ని పాల్గొనే అదృష్టాన్ని మాకు కల్గచేసినందుకు భక్తులు తమ ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

## ఉచితంగా రజాకార్ సినిమా టికెట్స్ పంపిణీ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/కీసర మండలం:**
కీసర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రజాకార్ సినిమా టికెట్లను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజలు రజాకార్ల కాలంలో పడ్డ కష్టాలను కండ్లకు కట్టినట్టు చూపించారని,ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని ఆశిస్తూ , బిజేపి నాయకులు వెంకట్ రెడ్డీ ఉచితంగా టికెట్ల పంపిణీ చేశారు.

## గ్రామ పంచాయితీ సెక్రెటరీ వినతిపత్రం అందజేత




**మనసాక్షి గొంతుక ప్రతినిధి / కీసర మండలం:**
స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, భారత ఉపప్రధాని, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే గ్రామపంచాయతీ తరపున అధికారికంగా నిర్వహించాలని చీర్యాల గ్రామ పంచాయితీ సెక్రటరీ నారాయణ వినతిపత్రం మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్,ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్ జెకె, సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.






# మోత మోగిస్తున్నది

విశ్వక్ సేన్ నటిస్తున్న తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. ఇందులో గ్యాంగ్ స్టర్ పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తారు. యువన్ శంకర్ రాజా సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఆయన స్వరపరిచిన ఆల్బమ్ నుండి '' సుట్టంలా సూసి...'' పాట విడుదలైంది. తాజాగా ''మోత..'' అనే మరో పాటని విడుదల చేశారు. ఈ పాట థియేటర్లలో మోత మోగుతుందని చిత్ర బృందం భావిస్తోంది. చంద్రబోస్ సాహిత్యం అందించారు. ఎంఎం.మానసి ఆలపించింది. ఈ పాటలో విశ్వక్ సేన్, ఆయేషా ఖాన్ కలిసి నటించారు. ఈ సినిమాలో నటి అంజలి కీలక పాత్రలో కనిపించనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. కృష్ణ చైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్నారు. చీకటి ప్రపంచంలో సామాన్యుడి నుంచి అసమాన్యుడిగా ఎదిగిన వ్యక్తి యొక్క ప్రయాణంగా ఈ చిత్ర కథనం ఉంటుంది. మే 17న ఈ సినిమాను విడుదల చేస్తారు.




# మృణాల్ ఠాకూర్ దూకుడు

సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. ఈ సినిమాతో ఆమె తెలుగు ఆడియన్స్‌లో చెరగని ముద్ర వేసుకుంది. సీతగా నటించి అందరి మన్ననలు అందుకుంది. సీతారామం సక్సెస్‌తో మృణాల్‌కు వరుసగా అవకాశాలు కూడా అందుతున్నాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ 'సుల్తాన్' సినిమాలో అవకాశం వచ్చిందని కానీ అది చేజారిపోయిందని ఈ ముద్దుగుమ్మ వాపోతూ చెప్పుకొచ్చింది. చివరికి ప్రయత్నించగా 'లవ్ సోనియా' సినిమాతో తనకు గుర్తింపు వచ్చిందంది. ఆ తర్వాత సినీ అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చాయని ఆమె చెప్పింది. సీతారామం సక్సెస్ తర్వాత మృణాల్ ఠాకూర్ రెమ్యునరేషన్‌ను డబుల్ చేశారని అయినా కూడా ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం.



# గుండె గుబేల్

తెలుగు ప్రేక్షకుల ముందుకు 2015 లో కంచె సినిమాతో వచ్చిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. తెలుగులో ఈ అమ్మడికి కంచె సినిమాతోనే మంచి గుర్తింపు లభించింది. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ తర్వాత పెద్ద హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కలేదు వచ్చిన మీడియం, చిన్న సినిమాలకు తన వంతు న్యాయం చేస్తూ అందాల ఆరబోతతో మెప్పించే ప్రయత్నం చేసింది. ఈ మధ్య కాలంలో తెలుగు ఫిల్మ్ మేకర్స్ అసలు ప్రగ్యా ని పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. అయినా కూడా ఈ అమ్మడి సోషల్ మీడియా సందడి కంటిన్యూ అవుతోంది. హీరోయిన్ గా దక్కని స్టార్ డమ్ అందాల ఆరబోత చేస్తున్న కారణంగా లభిస్తుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత చేస్తున్న ప్రగ్యా తాజాగా హోలీ సందర్భంగా కలర్ ఫుల్ అందాలను షేర్ చేసి కవ్వించింది. నడుము అందాలను చూపిస్తూ కవ్విస్తోంది. ఈ రేంజ్ లో నడుము అందాలను చూపిస్తూ, అందంగా కనిపిస్తున్నా కూడా ఎందుకు ప్రగ్యా కి సినిమా ఆఫర్లు ఎక్కువ రావడం లేదు అంటూ కొందరు ఫిల్మ్ మేకర్స్ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే ప్రగ్యా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ప్రగ్యా కలర్ ఫుల్ అందాలను మీరు ఒక లుక్కేయండి.




# రొమాన్స్ చేయడం ఈజీ కాదు

బ్లాక్ బస్టర్ 'డిజె టిల్లు'కు సీక్వెల్ గా రూపొందిన టిల్లూ స్క్వేర్ విడుదలకు రెడీగా ఉంది. సిద్ధు జొన్నలగడ్డ డిజె టిల్లుగా తన పాత్రను తిరిగి పోషించగా.. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ అతడితో రొమాన్స్ చేస్తోంది సిద్ధూతో ఆమె చేసిన శృంగార సన్నివేశాలు చాలా మందిని ఆకర్షించాయి. చివరగా అనుపమ ఈ సీన్స్ గురించి తన మౌనాన్ని వీడింది. అనుపమ పరమేశ్వరన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిల్లూ స్క్వేర్‌లో సిద్ధు జొన్నలగడ్డతో నటించిన ఘాటైన సన్నివేశాల గురించి హోస్ట్ ప్రశ్నించారు. ఇందులో రొమాన్స్ సీన్స్ గురించి ప్రశ్నించారు. అయితే కెమెరాల ముందు అంతమంది సమక్షంలో రొమాన్స్ సీన్లలో నటించడం అంత సులువు కాదని అనుపమ అంది. వందమంది ముందు నటించడం చాలా కష్టం. ఆ సమయంలో పాత్రలో లీనమవుతూ, ఆడియెన్స్ ని మెప్పించాల్సి ఉంటుంది. ఇది అంత ఈజీ కాదని అంది. రొమాన్స్ ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు కదా? అని అనుకుంటారు. కానీ అది నిజం కాదు.

# సోఫాలో చిరుత

రెండేళ్లగా సీనియర్ బ్యూటీ టబు కెరీర్ జెట్ స్పీడ్ తో దూసుకుపోతుంది. 50 ఏళ్ల వయసులోనూ టబు సత్తా చాటుతుంది. స్టార్ హీరోల చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కొనసాగుతూనే హాట్ పాత్రల్లోనూ నటిస్తోంది. 50 ఏళ్ల వయసులోనూ టబు రొమాంటిక్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదని నిరూపిస్తుంది. కుర్ర హీరోలతో ఘాటైన రొమాంటిక్ సన్నివేశాల్లో తనదైన మార్క్ వేస్తోంది. పాత్ర ని బట్టి టబు తనని తాను మౌల్డ్ చేసుకుంటూ నవతరం భామలకు ధీటుగా అవకాశాలు అందుకుంటుంది ఖూఫియా..బోళా లాంటి చిత్రాల్లో అమ్మడు ఏ రేంజ్ పెర్ఫార్మెన్స్ చేసిందో తెలిసిందే. ఇక `ది క్రూ`లో అంతకు మించి హాట్ గా అలరించడానికి సిద్ధమైంది. ఇప్పటికే క్రూలో టబు ఘాటు ఫోజులు నెట్టింట ఏ రేంజ్ లో వైరల్ అవుతున్నాయో కనిపిస్తూనే ఉంది. ప్రయాణికుల్ని అందం అనే ఎరతో బురిడి కొట్టించ బోతుంది. పక్కనే కరీనా కపూర్... కృతిసనన్ లాంటి బ్యూటీలు ఉన్నా వాళ్లను మించిన బ్యూటీతో టబు హైలైట్ అవుతుంది. ఇదిగో ఒక్కడ చిరుత పులి డిజైన్ దుస్తుల్లో సెగలు పుట్టించే భంగిమతో నెట్టింట్లోకి వచ్చేసింది. నవ నాయికల్ని మించి అమ్మడు తనలో వేడితో దాడి చేస్తుంది. సోఫాలో టబు అలా వయ్యారంగా పడుకుని కిల్లర్ లుక్ లో కవ్వించేస్తోన్న వైనానికి ఫిదా కాని దెవరు. మ్యాడమ్ లో ఆ వేడి ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదొక మచ్చు తునక లాంటిందే.

